చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

సంగెం/గీసుగొండ, జనవరి 8: జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందాడు. సంగెం ఎస్సై ఎల్.నరేశ్ కథనం ప్రకారం.. మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన గొడుగు రమేశ్(48) ఈ నెల 5న తిమ్మాపూర్ గ్రామానికి బైక్‌పై వెళ్లాడు. సాయంత్రం తిరిగి వస్తుండగా మండలంలోని గాంధీనగర్ శివారులో మొరం తరలిస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడిని వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. అలాగే, గీసుగొండ మండలం మొగిలిచెర్లకు చెందిన మేడిపల్లి రవి(46) కడుపునొప్పి భరించలేక రెండు రోజుల క్రితం ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందతూ బుధవారం మృతి చెందాడని సీఐ మహేందర్ తెలిపారు.

కల్లం నుంచి వడ్లు చోరీ

నెక్కొండ, జనవరి 8: ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం చోరీకి గురైన ఘటన పెద్ద కోర్పోలులో జరిగింది. గ్రామానికి చెందిన రైతు గంట వేణు తన ఎకరం పొలంలో సన్న ధాన్యం పండించాడు. కల్లంలోని ధాన్యాన్ని తరలించేందుకు బస్తాల్లో నింపి సిద్ధం చేసుకున్నాడు. సోమవారం రాత్రి 20 క్వింటాళ్ల ధాన్యం చోరీకి గురైంది. రూ. 50 వేల విలువైన ధాన్యాన్ని అపహరించుకుపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

నెక్కొండ, జనవరి 8: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఉపాధిహామీ పథకంలో మండలంలో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు జరిగిన పనులపై ప్రజావేదికలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

12న జిల్లాస్థాయి క్రీడోత్సవాలు

నెక్కొండ, జనవరి 8: మండలకేంద్రంలో ఏఐఏడబ్ల్యూ, డీవైఎఫ్ఐ, సీఐటీయూ, ఏఐకేఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12, 13వ తేదీల్లో జిల్లాస్థాయి క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి అన్నారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరుగుతాయని, విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని పేర్కొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ఖానాపురం, జనవరి 8: మండలకేంద్రంలోని గుడ్‌న్యూస్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఫాస్టర్ మిల్టన్ తెలిపారు. ప్రజలకు బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో, కంటి పరీక్షలు ఉచితంగా చేస్తామని, సమీప గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

'ఓపీ ధరలను నియంత్రించాలి'

నర్సంపేట, జనవరి 8: పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రుల ఓపీ ధరలను నియంత్రించాలని విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లాకేంద్రంలో డీఎంహెచ్‌వో సాంబశివరావును కలిసి వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన డీఎంహెచ్‌వో నర్సంపేట ఆర్డీవో సమక్షంలో ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఓపీ ధరలు ఉండాలని కోరారు. విద్యార్థి సంఘాల నాయకులు పవన్, మధుకర్, నవీన్, రవి, రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
సెప్టిక్ ట్యాంక్ క్లినర్
jobs Apply Now!
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326545

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

మాట్లాడుతున్న ఏసీపీ కిరణ్‌కుమార్

చట్టవ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు: నర్సంపేట ఏసీపీ

ఖానాపురం, జనవరి 8: చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారిపేటలో బుధవారం సాయంత్రం ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో సబ్‌డివిజన్ పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 5 లీటర్ల గుడుంబా, 150 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. రూ. 8500 విలువైన మద్యం బాటిళ్లు, రూ. 3 వేల విలువైన పొగాగు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 21 వాహనాలను తనిఖీ చేసి పత్రాలు సరిగా లేని వాటికి జరిమానా వేశారు. కార్యక్రమంలో దుగ్గొండి, నెక్కొండ సీఐలు సాయి రమణ, చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ శిబిరాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ కృష్ణ

ఆధార్ సేవా శిబిరం ప్రారంభం

నల్లబెల్లి, జనవరి 8: ఆధార్ సేవా శిబిరాన్ని తహసీల్దార్ ముప్పు కృష్ణ మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రారంభించారు. మండల ప్రజలు ఆధార్ అప్‌డేట్స్‌తోపాటు మార్పులు చేర్పులు, కొత్తగా నమోదు చేసుకునే వారు వినియోగించుకోవాలని సూచించారు. ఈ శిబిరం ఈ నెల 17వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందన్నారు. మొబైల్ నంబర్, అడ్రస్ మార్పు కోసం రూ. 50, బయోమెట్రిక్‌కు రూ. 100 చెల్లించాలని, కొత్తగా నమోదు చేసుకునే పిల్లలకు ఉచితమన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

దుగ్గొండి, జనవరి 8: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఢౌజండ్ పిల్లర్ లయన్స్ క్లబ్ ఉపగవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి తెలిపారు. నాచినపల్లి జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. విద్యార్థులు దాతల సహకారాన్ని వినియోగించుకొని బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతిలక్ష్మి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు చొప్పరి సోమయ్య, ఉపాధ్యాయులు మధుసుదన్, శ్రీను, గీత, సుమలత, సుధీర్, మాధవరావు, కమల, మాధవి, వెంకన్న, ప్రదీప్ పాల్గొన్నారు.

పిల్లలకు యూనిఫాం పంపిణీ

కరీమాబాద్, జనవరి 8: అండర్ రైల్వేగేట్‌లోని పలు డివిజన్లలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులకు బుధవారం యూనిఫాం అందజేశారు. 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ, సూపర్‌వైజర్ రమాదేవి పాల్గొన్నారు.

ముగ్గురు మహిళల బైండోవర్

నల్లబెల్లి, జనవరి 8: ముగ్గురు మహిళలను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు. హనుమకొండకు చెందిన ముగ్గురు మహిళలు రంగాపురంలో బుధవారం పెపర్లు ఏరుకుంటున్నారు. అనుమానం వచ్చిన కొందరు గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో మహిళలను స్టేషన్‌కు తరలించి వారి చేతుల్లో ఉన్న సంచులను తనిఖీ చేశారు. అందులో ఇత్తడి బందె, తాంబాళంతోపాటు ఇనుప సామగ్రి, చిత్తు పేపర్లు బయటపడ్డాయి. దీంతో మహిళలకు ఎస్సై కౌన్సెలింగ్ ఇచ్చి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

'మృతికి కారణమైన వ్యక్తిని శిక్షించాలి'

ఖిలావరంగల్, జనవరి 8: తన భర్తను హత్య చేసిన వ్యక్తిని శిక్షించాలని కోరుతూ ఓ మహిళ నిందితుడి ఇంటి ఎదుట నిరసనకు దిగిన ఘటన బుధవారం ఖిలావరంగల్‌లో జరిగింది. బాధితురాలు ఎండీ సంధ్యారాణి కథనం ప్రకారం.. తన భర్త ఎండీ హస్సేన్ తాపీమేస్త్రీగా పని చేస్తున్నాడు. గత అక్టోబర్ 10న పడమర కోటకు చెందిన తోటి మేస్త్రీ గూడూరు శివ వద్దకు వెళ్లాడు. హస్సేన్ అపస్మారక స్థితిలో ఉన్నాడని సంధ్యారాణికి శివ ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందాడు. ఈ మేరకు ఆమె శివపై ఫిర్యాదు చేసింది. కానీ, పోలీసులు పట్టించుకోవడం లేదని సంధ్యారాణి ఆరోపించింది. తనకు న్యాయం చేయాలని కోరింది.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

నర్సంపేట, జనవరి 8: ఆగి ఉన్న బైక్‌ను మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన ఇటుకాలపల్లిలో నర్సంపేట-మల్లంపల్లి ప్రధాన రహదారిపై బుధవారం సాయంత్రం జరిగింది. నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లికి చెందిన యాకూబ్, నవీన్ బైక్‌పై నర్సంపేటకు బయల్దేరారు. నల్లబెల్లి మండలకేంద్రానికి చెందిన నితీశ్ బైక్‌పై వస్తూ ఇటుకాలపల్లి శివారులో హైవేపై ఆగి ఉన్న బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో రెండు బైక్‌లపై ఉన్న యాకూబ్, నవీన్, నితీశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని పట్టణంలోని జనరల్ ఆస్పత్రికి తరలించారు.

క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి

పర్వతగిరి, జనవరి 8: పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఐ ప్రకాశ్ సూచించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు, వ్యాక్సిన్ స్టోరేజీని పరిశీలించారు. రోళ్లకల్, పర్వతగిరి సెంటర్లలో పిల్లలకు వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం అమలు తీరును తనిఖీ చేసి సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యాక్సినేషన్ మేనేజర్ రవీందర్, హెచ్ఈవో విద్యాసాగర్, వైద్యాధికారి ఉదయ్‌రాజ్, డాక్టర్ మౌనిక, పార్మాసిస్టు రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

పది ఇసుక ట్రాక్టర్లు సీజ్

ఖిలావరంగల్, జనవరి 8: మిల్స్‌కాలనీ మీదుగా అక్రమంగా తరలిస్తున్న పది ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు సీఐ వెంకటరత్నం తెలిపారు. వాల్టా చట్టం ప్రకారం కేసు నమోదు చేశామని తెలిపారు. అక్రమంగా ఇసుక, మొరం మట్టి తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- విద్యా సంస్థల్లో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలి
- మౌలిక వసతులు కల్పించాలి
- కలెక్టర్ సత్యశారద

వరంగల్‌చౌరస్తా, జనవరి 8: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సత్యశారద అన్నారు. వరంగల్ 27వ డివిజన్ యాకుబ్‌పుర ఎస్సీ, ఎస్టీ, గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలతోపాటు రంగశాయిపేట ప్రభుత్వ పాఠశాల, డిగ్రీ కళాశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని బుధవారం ఆమె సందర్శించారు. పరిసరాలు, వంట గదులను పరిశీలించారు. పరిశుభ్రంగా, నీరు నిల్వకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పెట్టెల్లో విద్యార్థులు వేసే వినతులను చదివి, సమస్యలను డీఈవో ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. విద్యార్థులకు పరీక్ష కిట్లతోపాటు డిక్షనరీలను అందజేశారు. అనంతరం భోజనంతోపాటు మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, డీబీసీడీవో పుష్పలత, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, టీజీఈడబ్ల్యూఐడీ ఈఈ జనార్దన్‌రెడ్డి, డీఈ రాజేందర్, ఏఈ అజీజ్‌ఖాన్ పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ఖిలావరంగల్: ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం వచ్చే నెల 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గురుకులాల్లో విద్య అభ్యసించాలనుకునే బాలబాలికలు ఆన్‌లైన్‌లో వచ్చే నెల 1వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ధ్రువీకరణ పత్రాల కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు సాధారణ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశాలు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతి వరకు, గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకులంలో 9వ తరగతి, ఖమ్మం గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్‌వోఈలో 8వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

ఎంపికలో పారదర్శకత పాటించాలి

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లతో సమీక్షించారు. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఇండ్లు లేని వారిని, నిరుపేదలను గుర్తించి వార్డు, గ్రామ సభల్లో చర్చించి ఎంపిక చేయాలన్నారు. గ్రామాల్లో లేని వారిని పిలిపించి సర్వే పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని దూపకుంట, పైడిపల్లి, రాయపర్తి, తిమ్మాపూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్లను లబ్ధిదారులకు అందజేసేందుకు నియమించిన బృందాలు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, తహసీల్దార్లు ఎండీ ఇక్బాల్, బండి నాగేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు ప్రగతిపై కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సత్య శారద పాల్గొన్నారు. జిల్లాలోని మూడు ప్రాంతాల్లో 31 ఎకరాల స్థలాన్ని గుర్తించామని, ఇంకా 55 ఎకరాల భూమిని ఈ నెల 20లోగా గుర్తిస్తామని కలెక్టర్ వివరించారు.

వరంగల్‌చౌరస్తా: బియ్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

వైద్య శిబిరాన్ని పరిశీలించిన డాక్టర్ రఘుబాబు

పర్వతగిరి, జనవరి 8: మండలంలోని అనంతారం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన, పాల ఉత్పత్తుల పోటీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ రఘుబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉందన్నారు. పశువైద్యాధికారి డాక్టర్ రాజు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అనంతరం ముగ్గురు ఉత్తమ పాడి రైతులకు బహుమతులు అందజేశారు. ఈ శిబిరంలో 106 పశువులకు చికిత్సలు అందించారు. ఇందులో 28 ఎదకు రాని పశువులు, 46 దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ, క్యాల్షియం లవణ మిశ్రమం అందించారు. 9 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించారు. 14 పశువులకు సాధారణ చికిత్స చేశారు. మరో దానికి కృత్రిమ గర్భధారణ చేసినట్లు డాక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జేవీవో అమరావతి, గోపాలమిత్ర సూపర్‌వైజర్ కే రఘువీర్‌రావు, గోపాలమిత్రలు కుమార్, ఉపేందర్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

ఎండోమెంట్ అధికారులకు వస్తువుల అప్పగింత

అధికారులకు వస్తువులు అప్పగిస్తున్న కమిటీ ప్రతినిధులు

కాశీబుగ్గ, జనవరి 8: కాశీబుగ్గలోని కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం ఇటీవల ఎండోమెంట్ ఆధీనంలోకి వెళ్లిన విషయం తెలిసిందే. అప్పటి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయానికి సంబంధించిన వస్తువులు, హుండీలు ఇతరాలను గతంలో అప్పగించారు. అలాగే, బుధవారం కాశీవిశ్వేశ్వరుడి వెండి వస్తువులు, దేవతామూర్తుల వెండి కవచాలు, ఆభరణాలు, మకరతోరణాలు, శివుడి ప్రణవట్టం, నాగపడిగలు, గోముఖి, హారతి పళ్లాలు, శఠారి గొడుగు, పూర్ణకుంభ కలశం, దీపపు కుందులు, బంగారు పూతతో చేసిన శివుని రెండు తలల త్రిశూలం, బంగారు పుస్తెలు, మట్టెలు, గొలుసులు అనేక రకాలైన ఇత్తడి వస్తువులను దేవాదాయ శాఖ ఈవో ఎన్.వెంకట్రావు, ఇన్‌స్పెక్టర్ అనిల్‌కు అప్పగించారు. అలాగే, ఆలయానికి సంబంధించిన రెండు బ్యాంకు అకౌంట్ల ఆర్థిక లావాదేవీలను అప్పగించినట్లు పూర్వ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ గోనె జగదీశ్వర్, మండల శ్రీరాములు, బోడకుంట్ల వైకుంఠం, మామిడి ఈశ్వరయ్య, పాశికంటి రమేశ్ పాల్గొన్నారు. అలాగే, ఆలయంలో పూజ సామగ్రి, కొబ్బరి ముక్కల సేకరణ టెండర్లు ఖరారు సేసినట్లు ఈవో వెంకట్రావు తెలిపారు. ఆలయంలో పూజా సామగ్రి విక్రయాల లైసెన్స్ కోసం బహిరంగ వేలంలో రూ. 95 వేలు, కొబ్బరి ముక్కల సేకరణను రూ. 37 వేలకు దక్కించుకున్నారని తెలిపారు. టెంకాయలు, పూజా సామగ్రి అమ్మకానికి రూ. 41 వేలకు టెండర్ ఖరారైనట్లు తెలిపారు. వీరి కాల పరిమితి 2025 డిసెంబర్ 31 వరకు ఉంటుందని చెప్పారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి: ఏసీపీ

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ

వర్ధన్నపేట, జనవరి 8: సైబర్ నేరాలపై విద్యార్థులు, యువకులు అవగాహన పెంచుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కష్టపడి సంపాదించుకొని బ్యాంకులో దాచుకున్న డబ్బును కొంతమంది ఆగంతకులు మోసంతో కాజేస్తున్నారని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు, ఆధార్, ఓటీపీ వివరాలు అడిగినా చెప్పొద్దన్నారు. ప్రతి నెలలో మొదటి బుధవారం ప్రజలు, విద్యార్థులు, యువకులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఏసీపీ వివరించారు. కార్యక్రమంలో ఎస్సైలు భూక్యా చందర్‌రాజు, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికను తొలగించాలి

జనావాసాల మధ్య శ్మశాన వాటిక ఏర్పాటును నిరసిస్తూ వర్ధన్నపేట పట్టణంలోని 2వ వార్డు కాలనీవాసులు ఆందోళన చేశారు. అనంతరం వర్ధన్నపేట ఏసీపీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ చర్చి ఆవరణలో శవాలను కననం చేస్తున్నారని, వార్డులోని మహిళలు, పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏసీపీకి ఫిర్యాదు చేసిన వారిలో వార్డు కౌన్సిలర్ సమ్మెట సుధీర్, మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, మైస సురేశ్, ఎండీ అప్సర్, ఎండీ అన్వర్, మచ్చ యాకయ్య, సురేందర్, కరీముల్లా, శ్రీనివాస్ ఉన్నారు.

విద్యార్థులకు వన్ నేషన్-వన్ ఐడీ కార్డులు

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా అధికారి

చెన్నారావుపేట, జనవరి 8: దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో కేజీ నుంచి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు ఆధార్ తరహాలో అపార్ (ఆటోమోటెడ్ పర్మనెంట్ అకాడమీ అకౌంట్ రిజస్ట్రీ) గుర్తింపు కార్డు అందుబాటులోకి రానుందని జిల్లా జెండర్, ఈక్విటీ కో ఆర్డినేటర్ కొల్లూరి ఫ్లోరెన్స్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో అపార్ ఐడీ ఎంట్రీ వివరాలను పరిశీలించారు. ఆధార్‌తో అనుసంధానం చేసిన ఈ ప్రత్యేక సంఖ్యను నమోదు చేస్తే విద్యార్థి కుటుంబ వివరాలు, మార్కుల సర్టిఫికెట్లు, తదితర వివరాలన్నీ తెలుసుకోవచ్చన్నారు. ప్రవేశ పరీక్షల దరఖాస్తుల్లో ఈ సంఖ్య నమోదు చేస్తే సరిపోతుందన్నారు. అపార్ కార్డుతో దేశంలో కేజీ నుంచి పీజీ వరకు అన్ని వివరాలు ఇందులో ఉంటాయన్నారు. అపార్ నంబర్‌నే విద్యార్థి జీవిత కాల ఐడీగా పరిగణిస్తున్నట్లు వివరించారు.

రవీందర్, విజయభాస్కర్‌రెడ్డి

దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం నూతన కార్యవర్గం

పోచమ్మమైదాన్, జనవరి 8: వరంగల్ దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. సంఘం శాశ్వత అధ్యక్షుడు ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవం నిర్వహించారు. శాశ్వత అధ్యక్షుడిగా ఆడెపు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా వీరరౌతు విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా శిరుపా మాధవ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషీ, మావురపు విజయభాస్కర్‌రెడ్డి, కానిగంటి అశోక్, మార్గం నాగరాజు, రవిప్రసాద్, అనపర్తి సురేశ్‌కుమార్, ఎండీ సమీయొద్దీన్, రాతిపెల్లి పరమేశ్, తాళ్లపల్లి పూర్ణచందర్, బొమ్మగారి రాజు, ఇనుగాల ప్రభాకర్, తిరుమల రమేశ్, నయీమొద్దీన్, వేల్పుగొండ రవీందర్, నంది శశికుమార్, న్యాయవాది బొల్లు సందీప్, అక్మల్‌పాషా పాల్గొన్నారు.

టీపీఎస్ఎఫ్ నూతన కార్యవర్గం

చెన్నారావుపేట, జనవరి 8: తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు మండల కార్యదర్శులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఉప్పరపల్లి కార్యదర్శి దబ్బెట కృష్ణంరాజు, ఉపాధ్యక్షుడిగా కాల్‌నాయక్‌తండా కార్యదర్శి గొడిశాల వికాస్, జాయింట్ సెక్రటరీగా కత్తెరపల్లి రాజు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా వీరన్న ఎన్నికయ్యారు.

పిల్లలు ఉన్నతంగా చదవాలి

గీసుగొండ, జనవరి 8: చదువుకు ఆర్థిక పరిస్థితులు ఆటంకం కాదని, పట్టుదలతో ఉన్నతంగా చదవాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పల్లెపాక దామోదర్ సూచించారు. మండలంలోని ఎలుకుర్తి జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం సర్వోదయ సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు బ్యాగులు పంపిణీ చేశారు. తల్లిదండ్రులు లింగ వివక్ష లేకుండా పిల్లలను చదివించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సౌజన్య, హెచ్ఎం సతీశ్ చంద్ర, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శ్రీనివాస్, కిషన్, రాహుల్, కో ఆర్డినేటర్ అక్తర్ పాల్గొన్నారు.

శ్రీకాంత్‌కు లేఖ అందజేస్తున్న వెంకటేశ్వర్లు

వికసిత్ భారత్‌కు శ్రీకాంత్ ఎంపిక

వర్ధన్నపేట, జనవరి 8: ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించనున్న వికసిత్ భారత్ యువ నాయకుల కార్యక్రమానికి మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన జక్కి శ్రీకాంత్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శ్రీకాంత్ బుధవారం మండలకేంద్రంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువ నాయకులను రాజకీయ రంగంలో ప్రోత్సహించేందుకు యంగ్ లీడర్స్ డైలాగ్-2025 కార్యక్రమాన్ని ఢిల్లీలో నిర్వహిస్తున్నదన్నారు. కేంద్రం పంపించిన లేఖను రాష్ట్ర యువజర సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు తనకు అందించారన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన

కరీమాబాద